క్లుప్తంగా

జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలి

● సంక్షేమ పథకాలు కావాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించాలి



మోటుమాలలో ఎన్నికల ప్రచారం చేస్తున్న సర్పంచ్ గోపి, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు

కొత్తపట్నం: సంక్షేమ పథకాలు మళ్లీ మన ఇళ్లకు చేరాలంటే మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో ఆరోసారి గెలిపించుకుని తద్వారా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకోవాలని మండలంలోని మోటుమాల సర్పంచ్ కోడూరి గోపి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని 15 పంచాయతీల్లో ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యకర్తలు ఇంటింటికి తిరిగి జగనన్న, బాలినేని చేసిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ మోటుమాల గ్రామ సచివాలయం పరిధిలో రూ.22 కోట్ల విలువైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారన్నారు. వారి బ్యాంక్ అకౌంట్లలో నేరుగా నగదు జమ చేశారన్నారు. తద్వారా లబ్ధిదారుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాయని తెలిపారు. ఉప్పు కొటారులకు గ్రావెల్ రోడ్లు, విద్యుత్ స్తంభాలు, వైర్ల ఏర్పాట్లు పనులు ప్రారంభించారన్నారు. 40 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న సర్వే నంబర్ 522లో 240 మందికి 350 ఎకరాలు భూ పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామంలోని ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పురిణి వెంకట్రావు, కోడూరి వెంకటరెడ్డి, పురిణి బ్రహ్మయ్య, జజ్జర సాంబయ్య, హరినారాయణ, కోటిరెడ్డి, చినిగే వెంకటేశ్వర్లు, వలమేటి శ్రీరాములు, పురిణి సీతారామయ్య, పురిణి శివకృష్ణ, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా శాంతి కళ్యాణం

మార్కాపురం టౌన్: పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి శాంతి కళ్యాణాన్ని అర్చకులు శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూలవిరాట్‌కు అర్చకుల ఆధ్వర్యంలో అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం, అర్చన, అష్టోత్తర పూజలు చేశారు.అనంతరం ఉదయం 11 గంటలకు వేద మంత్రాల మధ్య చెన్నకేశవ స్వామివారి కళ్యాణం వైభవంగా జరిపించారు. ఆలయ ఈవో జి.శ్రీనివాసరెడ్డి, చైర్మన్ పి.కేశవరావు, ధర్మకర్తలు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీలో చేరుతున్న ఒంగోలులోని వివిధ డివిజన్ల జనసేన కార్యకర్తలు కె.రాఘవేంద్ర (బుజ్జి), తదితరులకు పార్టీ కండువాలు వేసి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



రాజీనామా చేసి వైఎస్సార్ సీపీకి మద్దతు తెలుపుతున్న ఒంగోలు 28, 29, 30, 34, 35 డివిజన్ల వలంటీర్లతో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



వైఎస్సార్ సీపీలో చేరుతున్న ఒంగోలు 16వ డివిజన్ జనసేన నాయకులు, కార్యకర్తలను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, మేయర్ గంగాడ సుజాత

వైఎస్సార్ సీపీకి జై..!

పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీకి జై కొడుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఒంగోలు నియోజకవర్గంలో ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతానికి చెందిన టీడీపీ, జనసేన పార్టీల శ్రేణులు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడు, వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ కండువాలు వేయించుకుని పార్టీలో చేరుతున్నారు. రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఒంగోలు నియోజకవర్గానికి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చేస్తున్న మంచిని చూసి వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు చెబుతున్నారు. అందులో భాగంగా శనివారం పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు ఒంగోలులో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

– ఒంగోలు సబర్బన్

ఐదేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

● ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధే వైఎస్సార్ సీపీ ధ్యేయం
● ఎన్నికల ప్రచారంలో మంత్రి మేరుగు నాగార్జున



ప్రచార కార్యక్రమంలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున



బండ్లమూడి ఎస్సీకాలనీలో చర్చి విశ్వాసులతో మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధే వైఎస్సార్ సీపీ ధ్యేయమని ఆ పార్టీ సంతనూతలపాడు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా చీమకుర్తి మండలంలోని బండ్లమూడి, తొర్రగుడిపాడు ఎస్సీకాలనీల్లో శనివారం ఆయన పర్యటించారు. ముందుగా గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలు, గజమాలతో మంత్రి మేరుగు నాగార్జునను ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం బండ్లమూడి హరిజనవాడలోని చర్చిలో పాస్టర్ ఆశీర్వాదం తీసుకున్నారు. గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. గత ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. మరోసారి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తేనే సంక్షమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. మనందరి ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత, మన బిడ్డల భవిష్యత్తు, రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి మన చేతుల్లోనే ఉందన్నారు. అందుకోసం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, సంతనూతలపాడు ఎమ్మెల్యేగా తనను, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయుడుపాలెం బీసీ కాలనీలో ఎన్నికల ప్రచారంలో మంత్రి మాట్లాడుతూ బీసీల సంక్షేమం, అభ్యున్నతి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 100 శాతం అమలుచేసిన సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. గత చంద్రబాబు ప్రభుత్వ మోసాలను ప్రజలకు గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పథకాల ద్వారా లబ్ధిపొందిన ప్రతిఒక్కరూ జగన్ చేసిన మంచిని, చంద్రబాబు గతంలో చేసిన మోసాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని మంత్రి మేరుగు పిలుపునిచ్చారు. మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ప్రెసిడెంట్ పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, బండ్లమూడి సర్పంచ్ వెంకటలక్ష్మి రామారావు, బొంత కరుణప్రియా సంతోష్, ఎంపీటీసీ యన్నం విజయలక్ష్మి శేషురెడ్డి, కోడలి అంజలి మాలకొండయ్య, కూరాకుల సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, జొన్నలగడ్డ కోటేశ్వరరావు పాల్గొన్నారు.



ఒంగోలు 4వ డివిజన్ ఇస్లాంపేటలో ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీకావ్యతో ముస్లిం మహిళలు

వాసన్నకే ఓటేస్తాం..

జగనన్నను సీఎం చేస్తాం

● ఇస్లాంపేటలో ముస్లిం మహిళలు
● ఎన్నికల ప్రచారంలో బాలినేని శ్రీకావ్యకు విశేష ఆదరణ

ఒంగోలు టౌన్: మేమంతా వాసన్నకే ఓటేస్తాం.. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటాం.. మా ఇంటికి మేలు జరిగింది.. మా ఇస్లాంపేటలో ప్రతి ఇంటికీ మంచి చేశారు.. వారి రుణం తీర్చుకునే సమయం వచ్చింది.. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి బాలినేని రుణం తీర్చుకుంటామని ఇస్లాంపేట మహిళలు అంటున్నారు. ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు బాలినేని శ్రీకావ్య వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మహిళలతో కలిసి శనివారం ఇస్లాంపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎపెక్స్ స్కూలు పక్క వీధి నుంచి ప్రచారం ప్రారంభించిన శ్రీకావ్య.. సాయంత్రం మక్కా మసీదు నుంచి మొదలుపెట్టి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. బాలినేని హయాంలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలు పంచుతూ అందులోని విషయాలను వివరించారు. అభివృద్ధితో పాటుగా సంక్షేమ పథకాలకు చేసిన ఖర్చును వెల్లడించారు. మీ ఇంటికీ మేలు జరిగితేనే మాకు ఓట్లేయండి అని జగనన్న చెబుతున్న మాటలను గుర్తు చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఏ వీధికి వెళ్లినా శ్రీకావ్యను సొంతబిడ్డలా, తోబుట్టువులా ఆదరించారు. మా ఇంటికి రావాలంటే మా ఇంటికి రావాలంటూ ఆహ్వానించారు. మంచినీళ్లు, మజ్జిగ ఇచ్చి ఆప్యాయత చాటుకున్నారు. తప్పనిసరిగా తామంతా వాసన్నకే ఓట్లేస్తాం.. మీరు భరోసాగా వెళ్లిరండి అని చెప్పారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ ప్రజలకు ఏదైనా మేలు చేస్తే మరచిపోరని మరోసారి రుజువైందన్నారు. ప్రజల ఆదరణ చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. మామయ్య ఎవరినీ కష్టపెట్టలేదు.. ఇబ్బందులకు గురిచేయలేదు.. ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకున్నారు.. ఎంతో మంది నిరుపేదలకు సొంతనిధులతో పింఛన్లు ఇచ్చారు.. అలాంటి నాయకుడు గెలిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్న భరోసా కనిపిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిందని తెలిపారు. పుట్టిన బిడ్డ దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేసిందని చెప్పారు. గతంలో చంద్రబాబు పాలనలో అరకొర పథకాలు అమలు చేసేవారని, ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారని వివరించారు. ఒంగోలు నగరంలో ఒక్క గుడిసె కూడా కనిపించకూడదన్న లక్ష్యంతో బాలినేని శ్రీనివాసరెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. రేపటి ఎన్నికల్లో గెలిచిన తర్వాత నగరంలోని 25 వేల మంది నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ ఎవరికైనా ఇంటి స్థలం మంజూరుకాకపోతే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముస్లిం మహిళలంతా కలిసి శ్రీకావ్యతో ఫొటో తీయించుకున్నారు. వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ జలీల్, కార్పొరేటర్ నూర్జహాన్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు కాలేషా, సీనియర్ నాయకులు ఖాదర్ బాషా, చాంద్ బాషా, నగర అధ్యక్షుడు మునవర్, ఆసిమ్, హయాతి, కరాటే కరిముల్లా, రఫి, సాదిక్, బాజీ, మౌలా, ముహమ్మద్ ఖాన్, ఫ్రూట్స్ మాబు, బొమ్మినేని మురళి, బ్రహ్మారెడ్డి, జిల్లెలమూడి రమాదేవి, షకీల్, జాఫర్, రబ్బానీ, అబిద్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి బాలినేని ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి శనివారం ఉదయం స్థానిక రంగారాయుడు చెరువు సమీపంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో బాలినేని గెలిచి ఆరోసారి ఎమ్మెల్యేగా కావాలని కోరుతూ బాకా బ్రదర్స్ శివారెడ్డి, రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బాలినేనిని గజమాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సీసీకేఆర్ అధినేత లక్ష్మణ్‌కుమార్‌రెడ్డి, యరజర్ల రమేష్, కావటి రవికుమార్, మల్లంగి, రవీంద్రరెడ్డి, మేడగం కృష్ణారెడ్డి, కుండా శ్రీనివాసులరెడ్డి, కావటి రవికుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

జగనన్న పథకాలు చూసి ఓటేయండి

● వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు రూరల్: దేశంలో ఎక్కడా లేని విధంగా నవరత్నాల పేరుతో పేదలకు ఐదేళ్ల పాటు విజయవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన సీఎం జగనన్నను చూసి ప్రస్తుత ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆ పార్టీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి ప్రజలను కోరారు. ఒంగోలు మండలంలోని గుండాయపాలెంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహంచారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు ఆయనకు హారతి పట్టి స్వాగతం పలికారు. యువకులు కేరింతలు కొడుతూ జయజయధ్వానాలు చేశారు. అనంతరం ప్రణీత్‌రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి, తన తండ్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన అభివృద్ధిని, జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయనకు ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. గుండాయపాలెం నుంచి ఒంగోలుకు నూతనంగా తారురోడ్డు నిర్మించామని తెలిపారు. గుండాయపాలెంలో సీసీ రోడ్లు నిర్మించామని చెప్పారు. గ్రామస్తుల చిరకాలవాంఛ అయిన ప్రభుత్వ పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చడమే కాకుండా నూతన భవనాలు నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు. అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో 1.60 వేల మందికి సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగాలిచ్చినట్లు చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వంలోనూ ఒకేసారి ఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవని ప్రణీత్‌రెడ్డి అన్నారు. ఈ ఘనత కేవలం జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను, పింఛన్లను ఇంటి వద్దకే జగనన్న అందజేశారన్నారు. టీడీపీ, జనసేన దుష్ట కూటమి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని ప్రణీత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణ, వైస్ ఎంపీపీ వాణి, పేతూరు, పార్టీ గ్రామ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమించి ఇల్లు కడుతున్నారంటూ ఫిర్యాదు



ఈఓపీఆర్‌డీకి ఫిర్యాదు చేస్తున్న గుండ్లాపల్లి ఎంపీటీసీ పద్మకుమారి, ఆ గ్రామ యువకులు

మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి గ్రామం–కారుమూడివారిపాలెం మధ్య ఉన్న చిన్న రహదారిని ఆక్రమించి గుత్తికొండ శ్రీనివాసరావు అనే వ్యక్తి అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టాడని, తక్షణమే ఇంటి నిర్మాణాన్ని ఆపాలని గుండ్లాపల్లి ఎంపీటీసీ పల్లకి పద్మకుమారితో కలిసి ఆ గ్రామానికి చెందిన వ్యక్తులు ఈఓపీఆర్‌డీకి శనివారం ఫిర్యాదు చేశారు. రోడ్డు ఆక్రమణ జరిగితే స్కూల్ బస్సుల రాకపోకలకు, స్వామి వారి గ్రామోత్సవాల సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ఆ వ్యక్తి ఇంటి నిర్మాణం మొదలుపెట్టినప్పుడే అభ్యంతరం వ్యక్తం చేశామని తెలిపారు. అప్పుడు కొంతకాలం ఆగిన తర్వాత మళ్లీ ప్రస్తుతం ఇంటి నిర్మాణం మొదలుపెట్టాడని, వెంటనే అతనికి నోటీసులు జారీ చేయించి తన స్థలంలో మాత్రమే ఇల్లు కట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

జగనన్నతోనే సామాజిక న్యాయం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

● కరపత్రిక ఆవిష్కరించిన మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
● దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు వెంగళరావు ప్రచారం

ఒంగోలు సెంట్రల్: దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రూపొందించిన సామాజిక న్యాయం–జగనన్నకే సాధ్యం కరపత్రికను మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఆ సంఘ జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు ఆధ్వర్యంలో కరపత్రిక ఆవిష్కరించిన బాలినేని మాట్లాడుతూ దళితులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సేవలను కరపత్రంలో చక్కగా పొందుపరిచారన్నారు. ప్రజలకు వివరించేందుకు సమాయత్తమైన చప్పిడి వెంగళరావు, ఆయన బృందాన్ని అభినందించారు. వెంగళరావు మాట్లాడుతూ ఐదు సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేసి పేద ప్రజల కోసం సుదీర్ఘ పాలన అందించి పేదలకు నివాస స్థలాలు ఇప్పించిన గొప్ప నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

దళిత, గిరిజన, బహుజన, ముస్లిం, క్రిస్టియన్‌లు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, మాజీ కౌన్సిలర్ కట్టా సుధాకర్, ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పత్రా బంగారం, ఐక్యవేదిక నాయకులు సురేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 20 కుటుంబాలు

● పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన మంత్రి మేరుగు నాగార్జున



వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి: టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున శనివారం పార్టీ కండువాలు వేసి ఆహ్వానం పలికారు. చీమకుర్తి మండలంలోని పిడతలపూడి గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు చీమకుర్తిలోని పార్టీ కార్యాలయంలో మంత్రి మేరుగు నాగార్జున సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వైఎస్సార్ సీపీ గెలుపు కోసం పనిచేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీలో ఎక్కువ మంది కార్యకర్తలు చేరడంతో పార్టీలో జోష్ పెరిగింది. పిడతలపూడి గ్రామానికి చెందిన స్థానిక నాయకుడు మేకల వీరారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో టీడీపీ మాజీ సర్పంచ్ ఈర్ల శ్రీను, ఏడుకొండలు, రమణయ్య, టీడీపీకి చెందిన మరో 20 కుటుంబాల వారు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.